

ఇంటి నుంచే వివాహ రిజిస్ట్రేషన్
జిల్లాలో ఆన్‌లైన్ మ్యారేజీ రిజిస్ట్రేషన్లకు మంచి స్పందన వస్తోంది. వివరాలు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుంటే చాలు.
- 8లో



శోభాయమానం పెనుశిల క్షేత్రోత్సవం
పెనుశిల శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. హంస, హనుమంత వాహనాలపై శ్రీవారు విహరించారు.
- 8లో

	గరిష్ఠం	కనిష్ఠం
చిత్తూరు	34	25
తిరుపతి	33	25
తిరుమల	30	22
గూడూరు	35	27
నగరి	34	26

మామిడికి ప్యాక్ హౌస్

మామిడి రైతులు దిగుబడి అయ్యే కాయలను తోపుల్లోనే గ్రేడింగ్ చేసుకోవడం, నిల్వ ఉంచుకునేందుకు వీలుగా ప్యాక్ హౌస్‌ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటును అందిస్తోంది. జిల్లాలోని రైతులు ఉద్యాన పంటల కింద ప్రధానంగా మామిడి పంటను అత్యధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. పండ్లు, కాయలను విదేశాలకు సైతం ఎగుమతి చేస్తున్నారు. ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటును అందిస్తుండడంతో తోపుల్లోనే ప్యాక్ హౌస్‌లను నిర్మించుకునేందుకు రైతులు ఆసక్తిని కనబరుస్తున్నారు.

- తోటల్లోనే నిర్మాణానికి ప్రభుత్వం తోడ్పాటు
- రూ.2 లక్షల రాయితీ.. రూ 2లక్షల బ్యాంకు రుణం
- ఆసక్తితో ముందుకొస్తున్న మామిడి రైతులు
- జిల్లాలో 58 వేల హెక్టార్లలో మామిడి సాగు
- ఏటా 4లక్షల టన్నుల దిగుబడి



మామిడి తోపులో ప్యాక్‌హౌస్



చిత్తూరు అగ్రికల్చర్: మామిడి రైతులకు మరింత ప్రోత్సాహం కల్పిస్తూ ప్రభుత్వం ప్యాక్ హౌస్‌ల నిర్మాణానికి 50శాతం రాయితీ ఇస్తోంది. జిల్లావ్యాప్తంగా ఉద్యాన పంటల కింద మామిడి 58 వేల హెక్టార్లలో సాగులో ఉంది. అందులో తోతాపురి దాదాపు 37 వేల హెక్టార్లలో, ఇతర టేబుల్ రకం 21 వేల హెక్టార్లలో సాగవుతుంది. సాధారణంగా మంచి దిగుబడి వస్తే ఏటా 4 లక్షల టన్నుల మేరకు మామిడి చేతికందుతుంది. తోతాపురి మామిడిని రైతులు అత్యధికంగా జూస్ ఫ్యాక్టరీలకు తరలిస్తుంటారు. టేబుల్ రకం మామిడిని మార్కెట్‌లలో విక్రయిస్తారు. మార్కెట్‌ల ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తారు. నాణ్యమైన కాయలను విదేశాలకు కూడా ఎగుమతి చేస్తుంటారు. పక్వానికి వచ్చిన కాయలను రైతులు చెట్ల నుంచి దిగుబడి చేసి వెంటనే మార్కెట్‌కు ట్రాక్టర్‌లు, లారీల ద్వారా తరలించాల్సి వస్తుంది. ఈ క్రమంలో నాణ్యమైన కాయలను రైతులు తోపుల్లోనే గ్రేడింగ్ చేయాలంటే సరైన సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి. దీంతో మొత్తం కాయలను మార్కెట్‌కు తరలించడం వల్ల అక్కడి వ్యాపారులు గ్రేడింగ్ పేరుతో రైతుల వద్ద నుంచి అదనపు చార్జీ వసూలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు కాయలను గ్రేడింగ్ చేసుకునేందుకు వీలుగా ప్యాక్ హౌస్‌ల నిర్మాణానికి ప్రోత్సాహాన్ని అందిస్తోంది. దీంతో రైతులు తోపుల్లోనే ప్యాక్ హౌస్‌లను నిర్మించుకునేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారు.

ప్రోత్సాహం ఇలా..

ప్రతి రైతుకు మామిడి తోపు పరిధిలో ప్యాక్ హౌస్ నిర్మాణానికి 50 శాతం రాయితీ కింద ప్రభుత్వం రూ.2 లక్షల మేరకు అందిస్తుంది. మిగిలిన రూ.2 లక్షలు రైతు వాటా కింద బ్యాంకు రుణాన్ని అందిస్తుంది. దీంతో రైతులు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్యాక్ హౌస్‌ను 30 అడుగులకు 20 అడుగుల విస్తీర్ణంలో నిర్మించుకోవాలి. ప్యాక్ హౌస్‌లో 3 ఫ్యాన్‌లు, 5 విద్యుత్ బల్బులు ఏర్పాటు చేసుకోవాలి.

ఇప్పటికే 76 నిర్మాణాలు పూర్తి

మామిడి తోపుల్లో ప్యాక్ హౌస్‌లను నిర్మించుకునేందుకు రైతులు ఆసక్తిని కనబరుస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 30 వేల మంది రైతులు మామిడి పంటను సాగు చేస్తున్నారు. ప్రభుత్వం 50 శాతం రాయితీతో ప్యాక్ హౌస్‌లను నిర్మించుకునేందుకు ప్రోత్సాహం కల్పిస్తుండడంతో పలువురు ఆసక్తితో ముందుకు వస్తున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 76 ప్యాక్ హౌస్‌ల నిర్మాణాలు పూర్తి కాగా, మరో 35 హౌస్‌లు నిర్మాణదశలో ఉన్నాయి. ప్యాక్ హౌస్ ఏర్పాటు చేసుకుంటే రైతులు దిగుబడిని అక్కడే గ్రేడింగ్ చేసుకోవడం, నిల్వ ఉంచుకునేందుకు చాలా సౌకర్యంగా ఉంటుంది. అంతే కాకుండా రైతులు కాయలను మార్కెట్‌కు తీసుకువెళ్లిన వెంటనే వ్యాపారులు కూడా గ్రేడింగ్ సమస్య లేకుండా కొనుగోలు చేస్తారు

చాలా ఉపయోగం



ప్యాక్ హౌస్ నిర్మాణం వల్ల చాలా ఉపయోగం ఉంటుంది. కాయలు దిగుబడి అయిన సమయంలో గ్రేడింగ్ చేసుకునేందుకు, నిల్వ ఉంచుకునేందుకు సౌకర్యవంతంగా ఉంటుంది. మామిడి చెట్లకు అవసరమైన ఎరువులు, మందులు కూడా ప్యాక్ హౌస్‌లో నిల్వ ఉంచుకుని సకాలంలో వేయవచ్చు.

– అశోక్‌రెడ్డి, మామిడి రైతు, ఐరాల మండలం

రాయితీ హర్షణీయం



ప్యాక్ హౌస్‌ల నిర్మాణానికి 50 శాతం మేరకు రాయితీ ఇవ్వడం హర్షణీయం. కాయలు దిగుబడి అయిన వెంటనే ప్యాక్ హౌస్‌లోనే గ్రేడింగ్ చేసి మార్కెట్‌కు తీసుకెళ్లడం వల్ల మంచి ధరలు పలుకుతాయి. వ్యాపారులు కూడా గ్రేడింగ్ చేసిన కాయలను కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తారు.

– నారాయణరెడ్డి, మామిడి రైతు, సదుం

సద్వినియోగం చేసుకోవాలి



ప్రతి రైతు ప్యాక్ హౌస్‌ను తప్పనిసరిగా నిర్మించుకోవాలి. 50 శాతం రాయితీతో పాటు బ్యాంకు రుణాన్ని ప్రభుత్వం అందిస్తుంది. ప్యాక్ హౌస్‌లు నిర్మించుకుంటే కాయలు దిగుబడి సమయంలోనే కాకుండా పంట యాజమాన్యానికి అవసరమైన ఎరువులు నిల్వ ఉంచుకోవచ్చు.

– మధుసూదన్‌రెడ్డి, డీడీ, ఉద్యానవనశాఖ

న్యూస్‌రీల్

ఆస్పత్రుల్లో ఆడిట్ ప్రారంభం

చిత్తూరు రూరల్: జిల్లాలోని డీసీహెచ్ఎస్, డీఎంఅండ్‌హెచ్ పరిధిలోని ఆస్పత్రుల్లో 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బుధవారం ఆడిట్ ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్ర ఆడిట్ అధికారి మురళి తొలుత జిల్లా ఆస్పత్రుల్లో బృందంతో ఆడిట్ ప్రారంభించారు. ఆస్పత్రి నిర్వహణ, జమ, ఖర్చులు, పోస్టుల భర్తీ, వసతుల కల్పన, అభివృద్ధి పనులు, పరికరాలు తదితర అంశాలపై ఆడిట్ చేపట్టారు. అలాగే సీహెచ్‌సీ, ఏరియా, పీహెచ్‌సీలల్లో కూడా ఆడిట్ చేస్తామని బృందం పేర్కొంది.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



సూచనలిస్తున్న డీఎంహెచ్‌ఓ ప్రకాశం

గుడిపాల: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ప్రకాశం సూచించారు. బుధవారం మండలంలో తమిళనాడు సరిహద్దులో ఉన్న బొమ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పారిశుధ్యంపై గ్రామీణలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఓపీకి తగినంతగా మందులను ఉంచుకోవాలని తెలిపారు. ప్రసూతి కేసులను పెంచాలని తెలిపారు. వైద్యాధికారి రష్మిత, ఎంపీహెచ్‌వో భానుప్రకాష్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు మరింత వేగవంతం



పాతపేటలో పనులను పరిశీలిస్తున్న పీడీ గంగాభవాని

పులిచెర్ల(కల్లూరు): ఉపాధి పనులను మరింత వేగవంతం చేయాలని డ్వామా పీడీ గంగా భవాని తెలిపారు. బుధవారం మండలంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. పాళెం, పాతపేటల్లో చెరువుల్లో పూడిక తీత పనులు, వెంకట దాసరపల్లెలో మామిడి మొక్కల పెంపకం గుంతల పనులను పరిశీలించారు. ఆమె అధికారులతో మాట్లాడుతూ ఉపాధిలో రైతులకు ఉపయోగ పడే పనులను చేపట్టాలన్నారు. నీటినిల్వ పనులు, పండ్ల తోటల పెంపకం పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏపీడీ శ్రీనివాసులు, ఏపీఓ సౌకత్‌అలీ, ఈసీ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ తీర్థయాత్ర ప్యాకేజీ

పుత్తూరు రూరల్: పుత్తూరు ఆర్టీసీ డిపో నుంచి తీర్థయాత్ర ప్యాకేజీని ప్రవేశ పెట్టినట్లు డిపో మేనేజర్ ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శని, ఆదివారాల్లో కైలాసకోన, సురుటుపల్లి, నాగలాపురం, శింగిరికోన, నారాయణవనం, అప్పలాయగుంట ఆలయాలకు బస్సు సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. పుత్తూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఉదయం 6 గంటలకు బస్సు బయలు దేరుతుందని, పెద్దలకు రూ.180, పిల్లలకు రూ.100 చొప్పున చార్జీలు ఉంటాయని వివరించారు. వేసవి సెలవుల్లో ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి గడువు పొడిగింపు

చిత్తూరు కలెక్టరేట్ : విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగులు) బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి గడువు పొడిగించినట్లు కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి 2022–2023కు నోటిఫికేషన్ జారీ చేసినట్లు పేర్కొన్నారు. వివిధ సంఘాల అభ్యర్థన మేరకు ఈ నెల 15వ తేదీ వరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు తెలిపారు. వివరాలకు www.chittoor.ap.gov.in వెబ్‌సైట్‌ను పరిశీలించాలని పేర్కొన్నారు.

అద్దెకు ఆర్టీసీ ఖాళీ స్థలాలు

తిరుపతి అర్బన్ : ఆర్టీసీకి సంబంధించిన ఖాళీ స్థలాలను అద్దెకు ఇవ్వాలని నిర్ణయించినట్లు జిల్లా ప్రజారవాణాధికారి చెంగల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా స్థలాలను దశలవారీగా 15 ఏళ్ల పాటు అద్దెకు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఆసక్తిగలవారు ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 23వ తేదీ టెండర్లు ఖరారు చేస్తామన్నారు. తొలి దశలో వెంకటగిరి, సూళ్లూరుపేట డిపోల పరిధిలోని స్థలాలకు టెండర్లు ఆహ్వానిస్తున్నామని వివరించారు. వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీఎస్ఆర్టీసీ.ఏపీ.జీవోవీ.ఇన్‌లో చూడాలని కోరారు.

సమస్యలపై సత్వరం స్పందించాలి



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై తహసీల్దార్లు సత్వరం స్పందించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించారు. రెవెన్యూ అధికారుల సమీక్షలో మాట్లాడుతూ సమస్యల వినతులను పెండింగ్ లేకుండా చూడాలన్నారు. జిల్లాలో మొదటి విడతలో భూ రీసర్వే పూర్తయిన 134 గ్రామాల్లో సర్వే రాళ్ల నాటే ప్రక్రియను ఈనెల 10వ తేదీ లోపు పూర్తిచేయాలని పేర్కొన్నారు. రెండో విడత భూముల స్వచ్ఛీకరణ ప్రక్రియ 54 గ్రామాల్లో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ హ్యాబిటేషన్లలో కొత్త గా గుర్తించిన శ్మశాన వాటికలకు హద్దులను గుర్తించాలన్నారు. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, డీఆర్వో రాజశేఖర్, ఏఎస్పీ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విరివిగా రుణాలు

అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల కింద బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. బ్యాంకర్ల డిస్ట్రిక్ రివ్యూ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న తోడు పథకం కింద చిరు వ్యాపారులకు రూ.పదివేలు ఆర్థిక సాయానికి సంబంధించి లక్ష్యాలను అధిగమించాలన్నారు. ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీం కింద ఈ నెలాఖరు లోపు రుణాలు అందజేయాలని తెలిపారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శేషగిరిరావు మాట్లాడుతూ 2022–23 సంవత్సరానికి గాను లక్ష్యాలను అధిగమించి రుణాలు మంజూరు చేశామన్నారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా అనిల్ ఫుడ్ ప్రొడక్ట్స్‌కు రూ. 40 లక్షల రుణం మంజూరుకు సంబంధించిన చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

సీఎం జగనన్న యూత్ ఐకాన్



మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ యువత, మహిళలు

వడమాలపేట: రాష్ట్రంలో యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ యూత్ ఐకాన్‌గా ముఖ్యమంత్రి జగనన్న నిలుస్తున్నారని రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. బుధవారం మండలంలోని వడమాలపేట, వడమాల, పాదిరేడు, కదిరిమంగళం పంచాయతీలకు చెందిన టీడీపీ కార్యకర్తలు సుమారు 100 మంది మురళీ ఆధ్వర్యంలో, ఎస్వీపురం గుట్ట కింద హరిజనవాడకు చెందిన 10 మంది వైస్ ఎంపీపీ ఉపేంద్ర ఆధ్వర్యంలో మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొదటగా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలకు కండువా కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ నేత, మంత్రి సోదరుడు రాంప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ సదాశివయ్య, నాయకులు శివ, శ్రీనివాసులురెడ్డి, చినబ్బ, సిద్ధిక్ బాషా, మునిశేఖర్‌రెడ్డి, రమేష్‌రాజు, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులే దేశ ప్రగతికి రథ చక్రాలు



సింగపూర్ మేడే వేడుకల్లో జ్ఞానేంద్రరెడ్డి

సాక్షి చిత్తూరు : ఏ దేశ అభివృద్ధి అయినా కార్మికుల సంక్షేమంపై చూపే శ్రద్ధను బట్టి ఆధారపడి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(ఎన్ఆర్ఐ) మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డి అన్నారు. సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో బుధవారం సింగపూర్‌లో నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నేడు సింగపూర్ అత్యంత అభివృద్ధి చెందిన మహానగరంగా అవతరించిందన్నారు. దశాబ్దాలుగా ఎందరో తెలుగు కార్మికులు స్వస్థలాలను వీడి సింగపూర్‌ను కర్మ భూమిగా భావించి రేయింబవళ్లు కష్టించి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వలస కార్మికుల కోసం ప్రవాసాంధ్ర బీమాను ప్రవేశపెట్టి అండగా నిలుస్తోందన్నారు. తెలంగాణ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సింగపూర్ తెలుగు సమాజం నాయకులు బొమ్మారెడ్డి, కోటిరెడ్డి, జోతీశ్వర్, ప్రకాష్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

వర్క్ బిల్లులను అప్‌లోడ్ చేయాలి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పక్కన సీఈఓ ప్రభాకర్‌రెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి వర్క్ బిల్లులను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం జెడ్పీ కార్యాలయంలో ఎంపీడీఓ కార్యాలయాల ఏఓలతో జెడ్పీ చైర్మన్, సీఈఓ ప్రభాకర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ ఉద్యోగుల ముఖ హాజరు వివరాలను రోజు ఉదయం 11 గంటలకు జెడ్పీ కార్యాలయానికి పంపాలన్నారు. త్వరలో ఎంపీడీఓ కార్యాలయాలను తనిఖీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అందుకు సంబంధించి రిజిష్టర్, రిపోర్టులను సిద్ధం చేసుకోవాలన్నారు. సకాలంలో కోర్టు కేసులకు హాజరు కావాలని తెలిపారు. జెడ్పీ కార్యాలయంలో నిర్వహించే సమావేశాలకు ఏఓలే హాజరుకావాలని, కింద స్థాయి ఉద్యోగులను పంపకూడదని స్పష్టం చేశారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 75,789మంది స్వామివారిని దర్శించుకున్నారు. 27,684 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. కానుకల రూపంలో భక్తులు హుండీలో రూ.4.35 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ వారికి సకాలంలోనే దర్శనం లభిస్తోంది.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ మైనారిటీ నేతలు



మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ మైనారిటీ నాయకులు

రొంపిచెర్ల: రాష్ట్ర అటవీ, విద్యుత్, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో రొంపిచెర్ల–1 టీడీపీ ఎంపీటీసీ సభ్యురాలు రహీమబీ, పలువురు మైనారిటీ నాయకులు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన రహీమబీ, నాయకులు అజంతుల్లా, బారుద్దీన్, హలిమా, మజీమా, అధిల్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల అభ్యున్నతికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలిపారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించారని పేర్కొన్నారు. మంత్రి వర్గంలో స్థానం కల్పించారని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో ముస్లింలకు సరైన గుర్తింపు లేదని, అందుకే ఆ పార్టీని వదిలి వైఎస్సార్‌సీపీలో చేరామని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇస్తామని తెలిపారు. అందరు కలసికట్టుగా పార్టీ కోసం పని చేయాలని సూచించారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, నాయకులు బషీర్, చిన్న నాగరాజ, విజయశేఖర్, ఇజాజ్, బుడాన్ సాహెబ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ విత్తనాలకు ప్రతిపాదనలు

చిత్తూరు అగ్రికల్చర్: ఈ ఖరీఫ్ సీజన్‌కు రైతులకు అందించేందుకు 41,086 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వేరుశనగ విత్తనకాయలు కె6 రకం 38,550 క్వింటాళ్లు, నారాయణి రకం 1,050 క్వింటాళ్లు, ఎల్ఆర్‌జి కందులు 290 క్వింటాళ్లు, రాగి 160 క్వింటాళ్లు, పెసలు 36 క్వింటాళ్లు, ఉలవలు 1,000 క్వింటాళ్ల మేరకు అవసరం ఉంటుందని ప్రతిపాదించినట్లు ఆయన వివరించారు. విత్తనాలు అవసరమైన రైతులకు ముందస్తుగా ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఖరీఫ్ పంటల సాగు యాజమాన్యంపై క్షేత్ర స్థాయిలో రైతులు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

లోక్ అదాలత్ తీర్పు సుప్రీంతో సమానం

- 13న మెగా జాతీయ లోక్ అదాలత్
- రెవెన్యూ కేసుల రాజీకి అధికారులు చర్యలు తీసుకోవాలి
- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్



కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్

సాక్షి, చిత్తూరు : లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని, జిల్లాలో లోక్ అదాలత్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్ అన్నారు. కలెక్టరేట్ నుంచి డీఆర్వో రాజశేఖర్‌తో కలిసి ఆర్డీవో, జీపీ, తహసీల్దార్, వీఆర్వోలతో జడ్జి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ఈనెల 13న నిర్వహించే మెగా జాతీయ లోక్ అదాలత్‌లో రెవెన్యూ కేసులు ఎక్కువగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టుల్లో కేసులు పరిష్కారం అయినా మళ్లీ హైకోర్టులో అప్పీలు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. లోక్ అదాలత్ కేసులు పరిష్కరించుకుంటే మళ్లీ అప్పీల్ చేసుకునే అవకాశమే ఉండదని తెలిపారు. సత్వర న్యాయం పొందవచ్చునని తెలిపారు.

రాజీ చేసేందుకు కృషి చేయండి

కేసులు రాజీ చేసేందుకు అధికారులు కృషి చేయాలని జడ్జి తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రెవెన్యూకు సంబంధించి వివిధ కోర్టులలో సుమారు 7 వందలకు పైగా కేసులు ఉన్నాయన్నారు. మెగా జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేసేందుకు కృషి చేయాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, శ్మశాన వాటికలు, కుటుంబ, భూ తగాదాలు, వాగులు వంకలు, కుంటలు, చెరువులు, చిన్న చిన్న సమస్యలకు సంబంధించి నెలకొకసారి ఆర్డీవోలు, తహసీల్దార్లు సమావేశాలు నిర్వహిస్తే కేసులు చాలా వరకు పరిష్కరించవచ్చని చెప్పారు. డీఆర్వో రాజశేఖర్ మాట్లాడుతూ మండలాల వారీగా రెవెన్యూ కేసులకు సంబంధించి జాబితా తయారు చేయాలన్నారు. పరిష్కారం అయ్యే కేసులకు సంబంధించి కక్షదారులతో మాట్లాడి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏవో కులశేఖర్, సూపరింటెండెంట్ వాసు తదితరులు పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్స్ – చెన్నై Apollo HOSPITALS
డా॥ రాధా ప్రియ యలమంచి
MBBS,DNB (Gen.Med), DNB (Cardio)
కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, అపోలో మెయిన్ హాస్పిటల్, గ్రీమ్స్ రోడ్డు, చెన్నై
ఛాతి నొప్పి, ఒత్తిడి, మధుమేహం, శ్వాస ఆడకపోవుట, అధిక కొలెస్ట్రాల్ నిశ్చలమైన జీవనశైలి, అధిక రక్తపోటు, ఊబకాయం, గుండెపోటు యొక్క కుటుంబ చరిత్రతో బాధపడే రోగులు ప్రయోజనం పొందవచ్చును
తేది: 07-05-2023, ఆదివారం
ఉదయం 9.00 గం॥ల నుండి మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు
స్థలం: సుభాషిణి హాస్పిటల్, పుత్తూరు
ఇ.సి.జి., బి.పి., షుగర్ టెస్ట్‌లు, డాక్టర్ కన్సల్టేషన్‌తో కలిపి రూ. 750/-లకే చూడబడును
సుభాషిణి హాస్పిటల్స్
సంప్రదించవలసిన ఫోన్ నెం:
9105050505, 9885415915, 9177911066

క్లుప్తంగా

బిచ్చగాళ్లను కొట్టి.. కాసులు లాక్కొని..

చిత్తూరు రూరల్: స్థానిక బస్టాండ్‌లో కునుకు తీసే బిచ్చగాళ్లపై ఇద్దరు దాడి చేశారు. మంగళ వారం అర్ధరాత్రి వాళ్లను బెదిరించి కాసులు లాక్కొన్నారు. ఇది గమనించిన అక్కడున్న వ్యక్తులు ఆ గ్యాంగ్‌ను ప్రశ్నించారు. ఇలా ఎందుకు చేస్తున్నారని నిలదీస్తే వారు గుటకలు మింగారు. సమాధానం చెప్పేందుకు తడబడ్డారు. తమను కొట్టి డబ్బులు లాక్కొంటున్నారని ఓ అభాగ్యుడు చెప్పాడు. ఈ ఘటనను కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. వీడియో వైరల్ కావడంతో నిఘా వ్యవస్థపై విమర్శలు వెల్లువెత్తాయి.

8న ఐటీఐ అప్రెంటీస్ మేళా

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈనెల 8న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేళా నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొం టాయని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావచ్చన్నారు. ముందస్తుగా అప్రెంటీస్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చని లేదా నేరుగా హాజరు కావచ్చని తెలిపారు. వివరాలకు 9885195908, 9441496103 నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.

మృతదేహం వెలికితీత

- పోలీసుల అదుపులో హంతక తండ్రి

శాంతిపురం: తండ్రి చేతిలో హతమైన కొడుకు మృతదేహాన్ని రాళ్లబూదుగూరు పోలీసులు బుధవారం వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. అబకలదొడ్డి పంచాయతీ కాకర్లవంక వద్ద పొలాల్లో ఇల్లు కట్టుకుని నివసిస్తున్న పెద్దన్న తన కుమారుడు ఈశ్వరప్ప(35)ను గత నెల 26న హతమార్చి, శవాన్ని పూడ్చిపెట్టిన విషయం తెలిసిందే. ఈ విషయం మంగళవారం వెలుగు చూడడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. తహసీల్దార్ లోకేశ్వరరావు, కుప్పం రూరల్ సీఐ రియాజ్ అహ్మద్, రాళ్లబూదుగూరు ఎస్ఐ మునస్వామి సమక్షంలో బుధవారం మృతదేహాన్ని వెలికితీశారు. శవం సగం కుళ్లిన స్థితిలో ఉండడంతో వైద్యాధికారిని అక్కడికే రప్పించి పోస్టుమార్టం నిర్వహించారు.

ఇంటి నుంచే వివాహ రిజిస్ట్రేషన్

- మ్యానువల్ విధానానికి స్వస్తి
- ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ
- వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకుంటే చాలు

చిత్తూరు కార్పొరేషన్: వివాహ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్‌లైన్ విధానంలో అమలు కావడంతో మంచి స్పందన వస్తోంది. మ్యానువల్ విధానంకు స్వస్తి పలుకుతూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ వివాహాల నమోదుకు ఆన్‌లైన విధానాన్ని అమల్లోకి తీసుకు వచ్చింది. ఇది వరకు హిందూ, ప్రత్యేక వివాహాలకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మ్యానువల్ విధానంలో నమోదు చేయించుకోవాల్సి వచ్చేది. పెళ్లి కుమారుడికి 21 ఏళ్లు, పెళ్లి కుమార్తెకు 18 ఏళ్లు నిండిన తర్వాత వారి ఫొటోలు, ఆధార్‌కార్డులు, పదో తరగతి ధ్రువీకరణ పత్రాలు, ముగ్గురు సాక్షులతో దరఖాస్తు పూర్తి చేసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇచ్చేవారు. సబ్ రిజిస్ట్రార్ పరిశీలించి సంతకం చేసి వివాహ ధ్రువీకరణ పత్రం అందజేసేవారు. ఇకపై నేరుగా ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్‌లో వివాహ రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేసుకోవచ్చు.

www.refirtrationr.ap.gov.in వెబ్‌సైట్‌లో రెండు ఆప్షన్లు ఉంటాయి. హిందూ వివాహమైతే దానిపై క్లిక్ చేసి మొబైల్ నంబరు లేదా ఈ-మెయిల్ ద్వారా ఓటీపీతో లాగిన్ కావాలి. ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు పూర్తి చేసి ఆధార్‌కార్డులు, దరఖాస్తుదారుల ఫొటోలు, పదో తరగతి ధ్రువీకరణ పత్రం



ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిన వెబ్‌సైట్

అప్‌లోడ్‌చేయాలి. రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లేందుకు స్లాట్ బుక్ చేసుకుని సీఎఫ్ఎంఎస్ ద్వారా ఫీజు చెల్లించాలి. తర్వాత దరఖాస్తు సబ్‌రిజిస్ట్రార్‌కు ఇస్తే వారు పరిశీలించి సాక్షులతో సంతకాలు పెట్టించుకుని వెంటనే ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు. రిజిస్ట్రేషన్ అయ్యాక వివాహ ధ్రువీకరణ పత్రం ఆన్‌లైన్‌లో వస్తుంది. దీనికోసం సబ్ రిజిస్ట్రార్ సాధారణ సంతకం కాకుండా డిజిటల్ సంతకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

ప్రత్యేక వివాహాలకు

హిందూ వివాహ పద్ధతిలో జరగని వాటిని ప్రత్యేక వివాహాలుగా పరిగణిస్తారు. వీటికి సంబంధించి దరఖాస్తు విధానం మరోలా ఉంటుంది. దీనికి నెలరోజుల ముందే దరఖాస్తు చేసుకోవాలి. అభ్యంతరాలు తెలుసుకునేందుకు నెలరోజుల పాటు నోటీసులో ఉంచుతారు. ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే యథావిధిగా ధ్రువీకరణ పత్రం జారీ చేస్తారు.



ఆన్‌లైన్‌లో జారీ చేసిన వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్

సద్వినియోగం చేసుకోవాలి

ఈ ఏడాది జనవరి నుంచి ఆన్‌లైన్ వివాహ రిజిస్ట్రేషన్ విధానం ప్రారంభమైంది. వివాహ ధ్రువీకరణ పత్రాలు కావాలనుకునేవారు వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకుని స్లాట్ బుక్‌చేసుకోవాలి. రుసుం ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చు. ఈ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసువాలి.
– రహంతుల్లా, సబ్‌రిజిస్ట్రార్ చిత్తూరు అర్బన్

దుకాణం దగ్ధం కేసులో తమ్ముడే నిందితుడు

- ముగ్గురు నిందితుల అరెస్టు
- నేరానికి ఉపయోగించిన కారు సీజ్

పలమనేరు: పట్టణంలోని ఎంబీటీ రోడ్డు మర్కస్ కాంప్లెక్స్‌లో గతనెల 29న అర్ధరాత్రి జరిగిన ఆటో స్పేర్స్ దుకాణం దగ్ధం కేసులో యజమాని తమ్ముడే జిలాని(51) నిందితుడుగా తేలింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాలను సీఐ చంద్రశేఖర్ వెల్లడిం చారు. పట్టణంలోని బిస్మిల్లా ఆటో స్పేర్‌పార్ట్స్ దుకాణాన్ని ఈనెల 29న గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి నిప్పు పెట్టారు. దుకాణ యజమాని షేక్ అబ్దుల్ రెహమాన్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పట్టణంలోని సీసీ కెమరాల పుటేజీలను పరిశీలించారు. ఇందుకు సంబంధించి చిత్తూరు పట్టణ సమీపంలోని అశోకపురం వద్ద ఓ కాలిన కారుతో పాటు కొందరు వ్యక్తులు అనుమానంగా ఉన్నారనే



నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు



సీజ్ చేసిన కాలిన కారు

సమాచారంతో అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా రెహమాన్, అతని సోదరుడు జిలానీ కలసి దుకాణాన్ని నిర్వహించినట్టు తెలిసింది. వివాదాల కారణంగా అన్నపై తమ్ముడు కక్ష పెంచుకున్నాడు. జంషీర్(32), అతని స్నేహితులైన జావీద్(27)తో కలసి గతనెల 29న అర్ధరాత్రి కారులో పలమనేరులోని దుకాణం వద్దకు వచ్చారు. కారు డిక్కీలోని పెట్రోల్‌ను దుకాణంపై పోసి నిప్పు అంటిస్తుండగా, కారు వెనుక భాగం సైతం నిప్పంటుకుంది. కాలుతున్న కారుతోనే చిత్తూరు వైపు వెళుతున్న దృశ్యాలు పట్టణంలోని సీసీ కెమరా పుటేజీల్లో స్పష్టంగా కనిపించాయి. దీంతో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, నేరానికి వాడిన కారును సీజ్ చేసినట్టు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కేసును వేగంగా ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్ఐ సుబ్బారెడ్డి, ఐడీ, క్రైమ్ పార్టీ సిబ్బందిని ఆయన అభినందించారు.

తహసీల్దార్ల బదిలీ

తిరుపతి అర్బన్ : జిల్లాలో బుధవారం ఏడుగురు తహసీల్దార్లను బదిలీ చేశారు. వారిలో ప్రధానంగా చిన్నగొట్టిగల్లు తహసీల్దార్ బి.హనుమాన్ నాయక్‌ను బీఎన్ కండ్రిగ, అక్కడ పనిచేస్తున్న టీవీ సుబ్రమణ్యాన్ని తిరుపతి రూరల్, ఇక్కడ నుంచి ఎం. లోకేశ్వరిని చిన్నగొట్టిగల్లుకు బదిలీ చేశారు. అలాగే కలెక్టరేట్ ఎన్నికల విభాగంలో పనిచేస్తున్న పరమేశ్వరస్వామి, తహసీల్దార్ నిత్యానందబాబును సివిల్ సప్లయి తనిఖీ అధికారులుగా నియమించారు.



చిత్తూరు బులియన్

బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.61,200
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,500

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.76,000
రిటైల్ వెండి గ్రాము	రూ.79

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి

చిత్తూరు రూరల్: ఆస్తమా వ్యాధితో బాధపడుతున్న తన కుమార్తెకు వైద్యానికి సాయం చేసి, ప్రాణ భిక్ష పెట్టాలని ఐరాల మండలం చంద్రయ్యగారిపల్లెకు చెందిన భారతి విన్నవించారు. బుధవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌ను ఆమె కుమార్తెతో కలసి ఆశ్రయించారు. తన పెద్దకుమార్తె అనూష రెండేళ్ల కిందట ఆస్తమాతో అనారోగ్యం బారిన పడిందని తెలిపారు. ఈ వ్యాధి వ్యాప్తితో కొంత కాలానికి కుమార్తెకు మాట పడిపోయిందన్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాలోని పలు ఆస్పత్రులలో పరీక్షలు చేయించామని తెలిపారు. రూ.లక్షలు ఖర్చు చేసినా జబ్బు మాత్రం నయం కాలే దన్నారు. వేలూరులోని ఓ ఆస్పత్రిని ఆశ్రయిస్తే..గొంతుకు రంధ్రం



సమావేశంలో మాట్లాడుతున్న బాధిత తల్లి

వేశారని, అయినా ఎలాంటి ఫలితం కనిపించలేదని వాపోయారు. జిల్లా అధికారులు స్పందించి తన కుమార్తెకు ప్రాణ భిక్ష పెట్టాలని, వైద్య సాయం చేసి కాపాడాలని ఆమె వేడుకున్నారు.

నగల చోరీకేసులో నిందితుడి అరెస్టు

పులిచెర్ల(కల్లూరు): నగల చోరీ కేసులో నిందితుడు నరేష్(33)ను బుధవారం అరెస్టు చేసి, సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు సీఐ ఆశీర్వాదం, ఎస్ఐ రవిప్రకాష్ రెడ్డి తెలిపారు. బుధవారం నిందితుడి అరెస్టు చూపి, వివరాలను వారు వెల్లడించారు. గత నెల 25న కావేటిగారిపల్లె పంచాయతీ గొట్టిగింటి వారిపల్లెకు చెందిన లక్ష్మీపతినాయుడు ఇంట్లో చోరీ జరిగింది. కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో బీగాలు పగులగొట్టి బీరువాలోని 80 గ్రాముల బంగారం చోరీ చేశారు. దీనిపై కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈక్రమంలో బుధవారం గోపాలపురం వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా స్కూటీపై భీమవరం నుంచి కొత్తపేటకు వస్తున్న వ్యక్తిని అనుమానంపై ఆపి విచారించారు. తనది రొంపిచెర్ల మండలం దద్దాలవారిపల్లె అని, లక్ష్మీపతినాయుడు ఇంట్లో చోరీ చేసింది తానేనని ఒప్పుకున్నాడు. పదహేనేళ్లుగా చోరీలు చేస్తూ శిక్ష కూడా అనుభవించాడని సీఐ తెలిపారు. ఇతనిపై పీడీ యాక్టు కూడా నమోదు అయ్యిందని పేర్కొన్నారు. స్కూటర్ కూడా దొంగలించిందేనని, చోరీ సొత్తు స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.



నిందితుడి అరెస్టు చూపుతున్న పోలీసులు

కర్ణాటక మద్యం విక్రేత అరెస్ట్

పలమనేరు: కర్ణాటక నుంచి మద్యాన్ని అక్రమంగా తరలిస్తూ స్థానికంగా వ్యాపారం చేస్తున్న విక్రేతను పలమనేరు సెబ్ అధికారులు బుధవారం కీలపట్ల గ్రామంలో అరెస్ట్ చేశారు. అతని నుంచి కర్ణాటక మద్యం 276 ప్యాకెట్లను సీజ్ చేశారు. వివరాలిలా.. గంగవరం మండలం కీలపట్లకు చెందిన కార్తీక్ కొంత కాలంగా కర్ణాటక నుంచి మద్యాన్ని అక్రమంగా తరలించి స్థానికంగా విక్రయిస్తున్నాడు. ప్రత్యేక నిఘా ఉంచిన సెబ్ సీఐ ఎల్లయ్య సిబ్బందితో కలసి బుధవారం ఆగ్రామంపై దాడి చేసి ఇంటి వద్దే అతన్ని పట్టుకున్నారు. కర్ణాటక మద్యాన్ని సీజ్ చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు.



నిందితుడి అరెస్ట్ చూపుతున్న సెబ్ సీఐ ఎల్లయ్య

200 మంది డ్రైవర్లకు బీమా సౌకర్యం



ప్రీమియం మొత్తాన్ని విరాళంగా అందిస్తున్న మైనారిటీ సెల్ నాయకుడు సిద్ధిక్

పుంగనూరు: పట్టణంలోని సుమారు 200 మంది డ్రైవర్లకు ఇండియా పోస్టు ద్వారా బీమా సౌకర్యం కల్పించినట్లు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు. బుధవారం వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ నాయకుడు సిద్ధిక్ తన సొంత నిధులతో డ్రైవర్లకు ఒకొక్కరికి రూ.395 చొప్పున ప్రీమియం మొత్తాన్ని పోస్టల్ శాఖకు చెల్లించడంతో బీమా సౌకర్యం కల్పించారు. సతీష్ మాట్లాడుతూ ఈ బీమా కింద డ్రైవర్లు ఏవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. దివ్యాంగులకు రూ.2 లక్షలు చెల్లిస్తారని పేర్కొన్నారు. అలాగే రవాణా సౌకర్యానికి రూ.25 వేలు, అనారోగ్యానికి గురై చికిత్స పొందే రోజులకు రూ.1000 చొప్పున చెల్లిస్తారని వివరించారు. సిద్ధిక్ మాట్లాడుతూ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అంజుమన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు రెండు పాడి ఆవుల మృతి

గంగాధరనెల్లూరు : మండలంలోని వెజ్జుపల్లెలో బుధవారం పిడుగుపాటుకు శేఖర్‌రెడ్డికి చెందిన రెండు పాడి ఆవులు మృతి చెందాయి. శేఖర్‌రెడ్డి పొలం వద్ద చింతచెట్టు కింద పశువులను కట్టిపెట్టాడు. ఆకస్మాత్తుగా పిడుగులతో కూడిన వర్షం కురిసింది. చింతచెట్టుపై పిడుగుపడడంతో రెండు పాడిపశువులు మృతి చెందాయి. ఒక్కో పాడి ఆవు 10 నుంచి 12 లీటర్ల పాలు ఇస్తోంది. కళ్లెదుటే పిడుగుపడి పాడిఆవులు మృతి చెందడంతో రైతు కన్నీరుమున్నీరయ్యాడు.

బిడ్డ మృతి...తల్లి పరిస్థితి ఆందోళనకరం

చిత్తూరు రూరల్: చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవించిన ఓబిడ్డ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది..తల్లి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బాధిత కుటుంబ సభ్యులు కథనం మేరకు ..చిత్తూరు గిరింపేట కు చెందిన మోనిక గతనెల 27వ తేదిన ప్రసవం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిని ఆశ్రయించింది. అడ్మిట్ చేసుకున్న వైద్యులు ఆపరేషన్ చేయడంతో ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆపై పసికందును ఐసీయూకు తరలించారు. అక్కడి డాక్టర్ల సూచనల మేరకు ఆ బిడ్డను తిరుపతికి రెఫర్ చేశారు. అదే సమయానికి తల్లి పరిస్థితి కూడా బాగాలేదని సీఎంసీకి తీసుకెళ్లామని డాక్టర్లు సూచించారు. దీంతో కుటుంబసభ్యులు ఒకే సారి అంబులెన్స్‌లో తల్లిని సీఎంసీకి..బిడ్డను తిరుపతికి తీసుకెళ్లారు. తిరుపతిలో చికిత్స పొందుతున్న బిడ్డ బుధవారం మృతి చెందిందని, తల్లి పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. ప్రభుత్వాస్పత్రి సిబ్బందిని వివరణ కోరగా...తల్లికి షుగర్, బీపీ లెవల్ పెరిగాయని, బిడ్డ బరువు తక్కువ ఉందని తెలిపారు.

వైభవం.. మహాకుంభాభిషేకం



గంగమ్మ మూలవిరాట్‌ను తీసుకువస్తున్న అర్చకులు

తిరుపతి కల్చరల్ : నగరంలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయ మహా కుంభాభిషేక మహోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఐదు రోజుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడోరోజు ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసి నయాగశాలలో ఉదయం 7 నుంచి రాత్రి 7 గంటల వరకు నిర్విరామంగా వేద పారాయణం, వేద మంత్రోచ్చారణ, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత యాగశాలలో గోసేవతో మహా కుంభాభిషేకం ఆరంభమైంది. అనంతరం శాఖన శుద్ధి, వేదస్వస్తి, మంగళవాయిద్య ఘోష్టి చేపట్టారు. అనంతరం అమ్మవారికి సుప్రభాతం, ఆవాహనం చేసి సమస్త దేవతా మూర్తులు, యోగినీ ఘనములకు ఉపచార అర్చనలు చేశారు. అనంతరం జల అధివాస అనువాక మంత్రాలను పఠించారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మంత్ర అనుష్టానం, హోమాలు, అమ్మవారికి పంచగవ్యాధివాసం చేపట్టారు. అందులో భాగంగా ఆవు పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చెరుకు రసం, నవనీతములు వంటి 32 రకాల ద్రవ్యాలతో అభిషేకం చేశారు. సాయంత్రం మహామంత్రష్టం, మంగళహారతుల సమర్పణతో మూడోరోజు మహా కుంభాభిషేక పూజలు పరిపూర్ణమయ్యాయి. నాలుగోరోజైన గురువారం మహా కుంభాభిషేక మహోత్సవంలో ఉదయం అమ్మవారికి స్నపనం నిర్వహించనున్నారు. సాయంత్రం ధాన్యాధివాసం చేపడతారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు పుష్ప ఆధివాసము, పుష్పోత్సవం, పుష్పయాగం, దీపోత్సవం, సయ్యాధివాసం వంటి ప్రత్యేక పూజలు జరిపించనున్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు రామకృష్ణ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ కట్టా గోపీయాదవ్, ఈఓ ఎం.మునికృష్ణయ్య పాల్గొన్నారు.

శోభాయమానం..

పెనుశిల క్షేత్రోత్సవం



స్వామి, అమ్మవార్లకు ఊంజల సేవ నిర్వహిస్తున్న వేద పండితులు

- నరస్వతీ అలంకరణలో నృసింహుడు
- హంస వాహనంపై దేవదేవుడి కటాక్షం
- హనుమపై విహరించిన శ్రీవారు

రాపూరు : పెనుశిల లక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బుధవారం సరస్వతీదేవి అలంకరణలో స్వామివారు హంసవాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ముందుగా నారసింహుని అలంకార మండపంలో వేంచేపు చేశారు. సుగంధ సుమాలతో విశేషంగా తీర్చిదిద్ది హంసవాహనంపై కొలువుదీర్చారు. వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుంచి పారువేట మండపం వరకు క్షేత్రోత్సవం నిర్వహించారు.

సేదతీరేలా.. తిరుమంజనం

వివిధ సేవలతో అలసిపోయిన శ్రీవారికి సేద తీర్చేందుకు అర్చకులు మధ్యాహ్నం 12 గంటలకు స్నపన తిరుమంజనం జరిపించారు. దేవదేవేరుల ఉత్సవ విగ్రహాలను పాలు, పెరుగు, తేనె, వివిధ రకాల పళ్లరసాలు, చందనం, పసుపు, కొబ్బరినీటితో అభిషేకించారు. అనంతరం యాగశాలలో లక్ష్మీనారసింహ హోమం నిర్వహించారు.

హనుమపై శ్రీవారు

శ్రీరామచంద్రుని అలంకారంలో ముస్తాబైన నృసింహస్వామివారు రాత్రి బంగారు హనుమవాహనాన్ని అధిష్టించారు. మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఈ క్రమంలో గురువారం ఉదయం పూలంగిసేవ, సింహవాహనసేవ, మధ్యాహ్నం స్నపన తిరుమంజనం, సాయంత్రం సహస్రదీపాలంకరణసేవ, రాత్రి గరుడసేవ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తిరుపాల్‌రెడ్డి, ఈఓ జనార్దన్‌రెడ్డి తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COMPUTER EDUCATION
■ ఫ్రీకోర్సులు(Labఫీonly),జనరల్/Advacned కోర్సులు(20%offer).DCA,PGDCA,MS-Office, C, C++,VB,Java,DTP,Python,Tally,Spoken English,SCT,663,భవానీనగర్,TPT,9440706077

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA,Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION
■ BA,B.Com,Gen/CS, B.Sc(All), M.Sc (All), MA (All), M.Sc (CS), Diploma, B.Tech,M.Tech &Paramedical Distance /Regular/Online Prog. ✆ 9494873721.

ONE SITTING
■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com,B.Sc, BBA, B.Tech,M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

PARAMEDICAL
■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

Real Estate

FLATS FOR SALE
■ తిరుపతి, కపిలతీర్థం దగ్గరలో NGOల కాలనీలో కొత్త అపార్ట్‌మెంట్ నందు Ready to Occupy 2 BHK ఫ్లాట్లు రూ.4500/Sqft కే అమ్మకానికి కలదు, ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. నో బ్రోకర్ ✆ 9666821667

LEASE
■ చంద్రగిరి టౌన్ నందు పూర్తి రన్నింగ్ కండీషన్‌లో గల హైడ్రోలిక్ వాటర్ సర్వీస్ గ్యారేజ్‌ను బాడుగకు ఇవ్వబడును. ✆ 9394424242, 8074559499.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/-
అదనపు లైనుకు రూ.: 90/-
Contact
9705444178
9951602970

PLOTS FOR SALE
■ తిరుపతి బైపాస్ నుండి 2 K.Mలో దుర్గ సముద్రం వద్ద శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కార్పొరేట్ స్కూల్స్, ఎమరాల్డ్స్, శ్రీ చైతన్య కాలేజీలు, విష్ణు ప్రియ విల్లాస్‌కు సమీపాన 100 Feets తారు రోడ్డుకు దగ్గరగా Land Conversation తో Ready for Registration, 100% వాస్తు ప్లాట్స్ అమ్మక మునకు కలవు. ✆ 7799412641.

Services

బంగారం కొనబడును
■ బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5800. సంప్ర: 9700312403, 9398394289.

BUSINESS SERVICE



BUSINESS OFFER
■ మా కంపెనీ యొక్క టీ పౌడర్ డిస్ట్రిబ్యూటర్స్ మండలాల వారిగా తక్కువ పెట్టుబడితో కావలెను. మార్కెటింగ్ సపోర్టు. సంప్ర: 86183 16297

Wanted

■ తిరుపతిలోని ప్రముఖ గెస్ట్‌హౌస్ నందు పనిచేయుటకు సర్వీస్ బాయ్స్, హౌస్ కీపింగ్ (లేడీస్ /జెంట్స్) కావలెను సంప్రదించండి: 8074922909.

■ Tele Callers (Female),Q: Any Degree Freshers/ Exp. S:8K to 16K, Vacancies: 5 No, Telugu & Any Other Language. Cont: M.R.Palli, Tirupati, 6303712347.

■ తిరుపతి ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ స్త్రీ, పురుషులు కావలెను. ఆకర్షణీయజీతం, 08గం. సమయం,జీ:11,000అందులో PF, ESI, ఫుడ్ సౌకర్యం, 9951393311, 9849436744.

■ తిరుపతిలో పావని క్లీనిక్ నందు పని చేయుటకు ANM/GNM నర్సులు కావలెను, కొర్లగుంట ప్రాంతం వారికి ప్రాధాన్యత, సంప్రదించండి: 9849646866.

■ RBL CREDIT CARDS AGENCY నందు పనిచేయుటకు Recovery Executives కావలెను. జీతం + అలవెన్స్ : 15వేలు. వివరాలకు సంప్ర : 79816 57599, 89190 11907.

■ కమీషన్ ప్రాతిపదిక పనిచేయడానికి బిజినెస్ అసోసియేట్‌లు కావాలి, మంచి కమీషన్, అవార్డులు, రివార్డులు ఇవ్వబడును. RKC Developers Pvt Ltd, 6281 431281.

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ, 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995984445

■ JOB VACANCY. Age 18 to 30. 10th to Any Degree, Office job 18,000 to 25,000, Work from home 15,000 to 18,000. ✆ 7207833091

■ రోష్ని డ్రైవింగ్ స్కూలు, కరకంబాడి రోడ్, తిరుపతి నందు డ్రైవింగ్ శిక్షణ ఇచ్చుటకు అనుభవం & క్రమశిక్షణ కల్గిన డ్రైవర్స్ కావలెను. ✆ 9553554400.

■ Walk-in-Interview @ Finfree, Chittoor 1) Tele Callers 2) System Operators Contact @ Office, Besides Pathi General Stores, SS Peeran St, CTR ✆ 8008142863, 7893778531

■ తిరుపతి, ప్రముఖ లాడ్జిలో రూమ్ సర్వీస్ చేయుటకు రూమ్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 10,000 - 15000/- లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 9346909051

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, ఆయాలు, భార్యభర్తలు కావలెను. ఫోన్: 9891036931, 9246585901

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 7815811791

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K-18K. విజయవాడ ఫోన్ : 9640528899 / 9640648899

■ Wanted Experienced Manager (F/M) & Female Beauticians Cum Makeup Artist @ VLCC Saloon / Skin & Hair Clinic. Tirupathi. Call : 81858 12911.

గమనిక

అందుబాటు ధరలో ఉద్యోగప్రకటన
అద్భుతమైన స్పందన...
సాక్షి
APPOINTMENTS
ఉద్యోగావకాశములు
మీ ఎంపికకు సులువైన మార్గం
ప్రతి మంగళ, శుక్రవారం
సాక్షి దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించండి.
SAKSHI
99122 20586
97054 44179

